www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 364 | గురువారం | 24 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

**డెలివరి బాయ్స్ ఆగడాలపై చర్యలు తీసుకోవాలి**



3

# సర్జికల్ స్ట్రైక్ తప్పదా..?


సరిహద్దు గగన తలంలో పహారా కోసం పాకిస్తాన్ నిఘా విమానాలు చక్కర్లు కొడుతున్నాయి. గతంలోలా భారత్ సర్జికల్ స్ట్రైక్‌కు దిగుతుందనే భయాలు పాకిస్తాన్‌కు ఉన్నాయి. గతంలో భారత్‌లో పాకిస్తాన్ హైకమిషనర్‌గా పనిచేసిన అబ్దుల్ బాసిత్ ఈ అంశంపై స్పందిస్తూ.. “ఈసారి భారత్ స్పందించే అవకాశాలు ఉన్నాయి.



**సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు సైతం భారీగా సర్జికల్ స్ట్రైక్‌ను డిమాండ్ చేస్తున్నారు**

తొలిఅడుగు, హైదరాబాద్ : పహల్గాంపై ఉగ్ర మూకల దాడి నేపథ్యంలో భారత్ ప్రతీకార చర్యలు దిగుతుందనే సందేహం పొరుగు దేశమైన పాక్‌లో వ్యక్తమవుతోంది. అందులోభాగంగా పీవోకేలోని ఉగ్రవాద శిబిరాలను పాకిస్థాన్ ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా దాడితో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు అయింది. ఈ దాడిలో 28 మంది మరణించడంతో.. భారతదేశం నుంచి తీవ్ర ప్రతిస్పందన వస్తుందనే భయాందోళనలు పాకిస్తాన్‌లో నెలకొన్నాయనే వాదన వినిపిస్తోంది. అందులోభాగంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిక్షణ శిబిరాలను వెంటనే ఖాళీ చేయాలని పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిక్షణ శిబిరాలను వెంటనే ఖాళీ చేయాలని పాక్ ఆదేశించినట్లు పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. నియంత్రణ రేఖ (ఎల్ఓసి)చుట్టూ హై అలర్ట్ జారీ చేయడంతోపాటు పాకిస్తాన్ సైనిక, నిఘా సంస్థల సీనియర్ అధికారులు నిరంతర సమావేశాలు నిర్వహిస్తున్నారని

2



## పహల్గాం దాడికి గట్టి జవాబు ఇస్తాం

**ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం ఉపేక్షించదని స్పష్టీకరణ**

తొలిఅడుగు, న్యూఢిల్లీ : జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులు, పౌరులే లక్ష్యంగా జరిగిన అత్యంత హేయమైన ఉగ్రదాడిపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ దాడిలో పలువురు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, దాడికి పాల్పడిన ఉగ్రవాదులను, వారి వెనకుండి నడిపించిన సూత్రధారులను విడిచిపెట్టబోమని రక్షణ మంత్రి రాజ్

2

## కాలిఫోర్నియాలో పెరిగిన సేల్స్ ట్యాక్స్ భారం



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: అమెరికాలోని ప్రముఖ నగరం కాలిఫోర్నియాలో ఇప్పటికే ఆ దేశంలోనే అత్యధికంగా 7.25 శాతం అమ్మకపు పన్ను (సేల్స్ ట్యాక్స్) అమలులో ఉంది. దీనికి అదనంగా, స్థానిక ప్రభుత్వాలు కూడా అమ్మకపు పన్నులను విధించుకునే అధికారం కలిగి ఉన్నాయి. సాధారణంగా ఈ అదనపు స్థానిక పన్నుల మిశ్రమ రేటు 2 శాతానికి మించకూడదనే నియమం ఉన్నప్పటికీ, కొన్ని స్థానిక ప్రభుత్వాలు ప్రత్యేక పన్ను

2

## హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డి, బృందం

- శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం
- వివిధ కంపెనీలతో పెట్టుబడులకు ఒప్పందాలు



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ నెల 16వ తేదీన రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనకు వెళ్లింది. అక్కడ వివిధ కంపెనీలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించింది. ఈ క్రమంలో రూ. 12,062 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పెట్టుబడుల ద్వారా తెలంగాణ యువతకు సుమారు 35,000 ఉద్యోగ అవకాశాలు వస్తాయని ప్రభుత్వం తెలిపింది. జపాన్‌కు చెందిన మారుబెని కంపెనీ హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో

2

## జైల్లోనూ వర్షిణితో కలిసుంటా..!



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన లేడీ అఘోరీని పోలీసులు ఎట్టకేలకూ అరెస్ట్ చేశారు. మంగళవారం యూపీలో అఘోరీతో పాటు ఇటీవల తనను పెళ్లి చేసుకున్న వర్షిణిని కూడా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిద్దరినీ హైదరాబాద్ తరలించారు. పూజల పేరుతో రూ.10 లక్షలు తీసుకుని మోసం చేశారని, మరో 5 లక్షలు ఇవ్వాలని బెదిరిస్తున్నారని ఓ మహిళ ఫిబ్రవరిలో మోకిలా పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు పోలీసులు అఘోరిపై చీటింగ్, బెదిరింపుల కేసు నమోదు చేశారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు అఘోరీ యూపీలో ఉన్నట్లు

2

## ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా




తొలిఅడుగు, న్యూఢిల్లీ : పహల్గామ్ మృతుల కుటుంబాలకు జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనుంది.

2

## స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు అనూహ్య స్పందన



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు.

2

## ఒక్కరోజే ఆరుగురు ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్య!



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. అయితే ఫలితాలు వచ్చి 24 గంటలు కూడా గడవక ముందే ఆరుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. పరీక్షల్లో తాము ఫెయిలయ్యామన్న మనస్తాపంతో మంగళవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నలుగురు విద్యార్థులు బలవన్మరణాని కి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్, తట్టి అన్నారం, వైయస్సార్ కాలనీకి చెందిన అరుంధతి (17) ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీ చదువుతుంది. నిన్న విడుదలైన పరీక్ష ఫలితాల్లో బొటనీ సబ్జెక్టులో అరుంధతి ఫెయిల్ అయింది. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన విద్యార్థిని మధ్యాహ్నం ఇంట్లో ఉరి వేసుకుని దారుణానికి పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే నాగోల్ లోని ఓ ప్రైవేటు

2

## టర్కీలో భూకంపం



2

# పహల్గాం దాడికి గట్టి జవాబు ఇస్తాం

మొదటిపేజీ తరువాయి

నాథ్ సింగ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఉగ్రవాదం పట్ల భారత్ ఏమాత్రం సహించబోదని ఆయన స్పష్టం చేశారు. దాడి ఘటన అనంతరం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌తో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, “ఇలాంటి చర్యలకు పాల్పడిన వారికి సమీప భవిష్యత్తులోనే గట్టి సమాధానం చెబుతాం” అని హెచ్చరించారు. “దాడి చేసిన వారిని పట్టుకోవడమే కాదు, ఈ కుట్ర వెనుక తెరచాటున దాగి ఉన్న వారిని కూడా వదిలిపెట్టం. దాడి చేసిన వారిని, వారి వెనుక ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుంటాం” అని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై పోరులో భారత్ ఐక్యంగా ఉందని, ఉగ్రవాదం పట్ల తమది ‘జీరో టాలరెన్స్’ విధానమని రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. అవసరమైన, తగిన ప్రతిచర్య తీసుకుంటామని ఆయన తెలిపారు. భారత్ ఒక ప్రాచీన దేశమని, ఉగ్రవాదానికి భయపడదని అన్నారు.

# కాలిఫోర్నియాలో పెరిగిన సేల్స్ ట్యాక్స్ భారం

ప్రభుత్వాలు ప్రత్యేక పన్ను అధికార చట్టాల ద్వారా ఈ పరిమితిని దాటి పన్నులు పెంచుకోవడానికి అనుమతి పొందాయి. గత నవంబర్ ఎన్నికల సమయంలో స్థానిక స్థాయిలో మొత్తం 115 అమ్మకపు పన్నుల పెంపు ప్రతిపాదనలు ఓటర్ల ముందుకు రాగా, వాటిలో 90 ప్రతిపాదనలు ఆమోదం పొందాయి, 25 తిరస్కరించబడ్డాయి. ఆమోదం పొందిన వాటిలో, సాధారణ అవసరాల కోసం ఉద్దేశించినవి 80 ఉండగా (వీటికి 50% కంటే ఎక్కువ ఓట్లు అవసరం), నిర్దిష్ట ప్రయోజనాల కోసం ఉద్దేశించిన ప్రత్యేక పన్నుల ప్రతిపాదనలు 6 ఉన్నాయి (వీటికి మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం). మరో 8 ప్రత్యేక పన్ను ప్రతిపాదనలు, 16 సాధారణ పన్ను ప్రతిపాదనలు ఓటర్ల ఆమోదం పొందడంలో విఫలమయ్యాయి. ఇప్పటికే అధిక పన్నుల భారం ఉన్న కాలిఫోర్నియాలో ఇన్ని అమ్మకపు పన్నుల పెంపు ప్రతిపాదనలు ఎలా ఆమోదం పొందాయనే దానిపై హెూవార్డ్ జార్విస్ పన్ను చెల్లింపుదారుల సంఘం అధ్యక్షుడు జోన్ కూపర్ కొన్ని కారణాలను విశ్లేషించారు. రాష్ట్రవ్యాప్త పన్నుల పెంపును వ్యతిరేకించే ఓటర్లు సైతం, స్థానిక ప్రభుత్వాలపై ఎక్కువ నమ్మకం ఉంచడం ఒక కారణంగా ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, బ్యాలెట్ ప్రక్రియను స్థానిక ప్రభుత్వాలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. పన్ను పెంపు ప్రతిపాదనలపై వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశం లేకుండా, చివరి నిమిషం వరకు వాటిని గోప్యంగా ఉంచడానికి ప్రయత్నిస్తారని ఆయన అన్నారు. పోలీసు, అగ్నిమాపక సేవలు వంటి ‘అత్యవసర ప్రభుత్వ సేవల’ కోసం నిధులు అవసరమని చెబుతున్నప్పటికీ, ఆ నిధులను పరిపాలనా ఖర్చులు, పెన్షన్లు, ప్రయాణాలు వంటి ఏ చట్టబద్ధమైన ప్రయోజనం కోసమైనా ఉపయోగించుకోవచ్చనే నిబంధన చిన్న అక్షరాలలో ఉంటుందని ఆయన వివరించారు. అలాగే, పన్నుల పెంపును తక్కువ చేసి చూపించే ప్రయత్నాలు కూడా జరుగుతాయని, ఉదాహరణకు, ఇప్పటికే 8% ఉన్న పన్నుకు అదనంగా అర శాతం (0.5%) పన్ను కలిపితే, అది అర శాతం పెంపు కాదని, వాస్తవానికి ఉన్న పన్నుపై 6% పైగా పెరుగుదల అని ఆయన గణితాన్ని ఉదహరించారు.

# ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

మొదటిపేజీ తరువాయి




ఉగ్రదాడుల్లో గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున సాయం ప్రకటించింది జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం. మంగళవారం పహల్గామ్‌లో జరిగిన దాడిలో ఇద్దరు విదేశీయలతో సహా మొత్తం 28 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రదాడుల నేపథ్యంలో ప్రస్తుతం కాశ్మీర్‌లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఘటనపై అప్రమత్తమై భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నాయి. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8-10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లు సమాచారం. 5-7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు తెలుస్తోంది

ఉగ్రదాడిపై హెూంమంత్రి అమిత్‌షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఉగ్రదాడి జరిగిన ఘటనా స్థలాన్ని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సందర్శించారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి వాళ్లకు ధైర్యం చెప్పారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మరో వైపు ఉగ్రదాడి విషయం తెలుసుకున్న సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ. వెంటనే బయల్దేరి భారత్‌కు వచ్చారు. భారత్‌కు వచ్చిన వెంటనే ఉన్నతాధికారులతో సమావేశమై తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ఇదే విషయంపై సాయంత్రం అత్యవసర కేబినెట్ మీటింగ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మీటింగ్‌లో భవిష్యత్ కార్యాచరణపై

# సర్జికల్ స్ట్రైక్ తప్పదా.?

మొదటిపేజీ తరువాయి

సమాచారం.మరోవైపు పహల్గామ్ దాడి నేపథ్యంలో భారత్‌లో ఆగ్రహావేశాలను వ్యక్తమవుతోన్నాయి. ఈ సంఘటనపై టీమిండియా ప్రధాన కోచ్, బీజేపీ మాజీ ఎంపీ గౌతమ్ గంభీర్.. తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నాను. బాధ్యులు దీనికి మూల్యం చెల్లించుకుంటారు. భారతదేశం దాడి చేస్తుందంటూ ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. గౌతమ్ గంభీర్ చేసిన ఈ ప్రకటన భారతదేశ వైఖరిని ప్రతిబింబిస్తుంది. ఇది పాకిస్తాన్‌లో సర్జికల్ స్ట్రైక్ భయాన్ని సృష్టించింది.జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ.. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు.ఈ ఉగ్రవాద దాడిని తాను తీవ్రంగా ఖండిస్తు న్నానన్నారు. అత్యంత దారుణమైన ఈ దాడి వెనుక ఉన్న వారిని వదిలిపెట్టబోమని ప్రజలకు తాను హామీ ఇస్తున్నాని స్పష్టం చేశారు.డీజీపీతోపాటు భద్రతా అధికారులతో ఈ అంశంపై మాట్లాడానన్నారు. ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ పోలీసు బృందాలు ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్నాయని వివరించారు.తన మరో ఎక్స్ ఖాతా ద్వారా లెఫ్టినెంట్ జనరల్ఎల్జీ సిన్హా మాట్లాడుతూ.. ఉగ్రవాదులను తటస్థీకరించడానికి ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ ప్రారంభించామన్నారు.యావత్ దేశమంతా కోపంగా ఉందని చెప్పారు.



తమ దళాలు రక్తం కారుస్తున్నాయని చెప్పారు. పహల్గామ్ దాడికి పాల్పడిన వారు.. భారీ మూల్యం చెల్లించుకుంటారని తాను దేశానికి హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు.ఎల్‌ఓసీ సమీపంలో ఉన్న అన్ని ఉగ్రవాద శిక్షణా కేంద్రాలను ఖాళీ చేయాలని పాకిస్తాన్ ఆర్మీ సీనియర్ అధికారులు వెంటనే సూచనలు ఇచ్చారని సమాచారం. గత రాత్రి ఆలస్యంగా.. ఉగ్రవాదులను సమీపంలోని గ్రామాలకు తరలించమని ఆదేశాలు జారీ అయ్యాయని తెలుస్తోంది. భారత్ ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉన్నందున.. అంటే సర్జికల్ స్ట్రైక్ లేదా వైమానిక దాడి వంటి చర్యలు తీసుకుంటారనే భయంతో పాక్ ఈ చర్యలకు పునుకొంది. ఉగ్రవాద దాడులపై ప్రతిస్పందించడంలో భారతదేశం ఆలస్యం చేయదని గత చరిత్ర చూస్తే ఇట్టే అర్థమవుతోందనే అభిప్రాయం పాక్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# టర్కీలో భూకంపం

**ఇస్తాంబుల్‌కు నైరుతి దిశలో 40 కి.మీ దూరంలో భూకంప కేంద్రం – బల్గేరియా, గ్రీస్, రొమేనియాలలో కూడా ప్రకంపనలు**

తొలిఅడుగు ఇంటర్నెట్ డెస్క్: టర్కీలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.2 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు ఆ దేశ అత్యవసర నిర్వహణ సంస్థ (ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ) వెల్లడించింది. ఈ భూకంపం కారణంగా ఇస్తాంబుల్‌లో బలమైన ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) వెల్లడించిన వివరాల ప్రకారం, ఇస్తాంబుల్ నగరానికి నైరుతి దిశగా సుమారు 40 కిలోమీటర్ల దూరంలో, భూమికి 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం కేంద్రీకృతమై ఉంది. భూకంప తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇస్తాంబుల్ వాసులు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. టర్కీతో పాటు పొరుగున ఉన్న బల్గేరియా, గ్రీస్, రొమేనియా దేశాల్లోనూ ప్రకంపనలు సంభవించాయి. భూకంపం వల్ల జరిగిన ఆస్తి నష్టం లేదా ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. సహాయక బృందాలు అప్రమత్తమై పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. 2023 ఫిబ్రవరిలో సంభవించిన పెను భూకంప విషాదం నుంచి టర్కీ పూర్తిగా తేరుకోలేదు. అప్పుడు 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం దేశంలో తీవ్ర విధ్వంసం సృష్టించింది. ఆ మహా విపత్తులో




ఒక్క టర్కీలోనే 53,000 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సిరియాలో కూడా సుమారు 6,000 మంది మరణించారు.

# ఒక్కరోజే ఆరుగురు ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్య!

మొదటిపేజీ తరువాయి

దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతురాలి సోదరుడు గౌతం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

**– కెమిస్ట్రీలో ఫెయిలైనందుకు బంజారాహిల్స్‌లో మరొకరు..**

ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఓ సబ్జెక్ట్ ఫెయిల్ అయినందుకు తీవ్ర మనస్థాపానికి గురైన బంజారాహిల్స్ రోడ్ నంబర్-2లోని ఇందిరానగర్ లో నివాసం ఉంటున్న సుమతి, రామకృష్ణల కూతురు నిష్ఠ (16).. కెమిస్ట్రీలో ఫెయిల్ అయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అప్పటి వరకూ కళ్లముందే ఉన్న తమ కూతురు విగతజీవిగా మారడంతో రామకృష్ణ దంపతులు కన్నీరుమున్నీరయ్యారు.

# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు అనూహ్య స్పందన

మొదటిపేజీ తరువాయి

ఈరోజు ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 112 మంది ఉన్నారు. వీరిలో 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు వేసేందుకు భవన నిర్వహణ విభాగం గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా.. 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో ఓటు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 25న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగనుంది. గత 22 ఏళ్లుగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తోంది. అయితే 22ఏళ్ల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీలు పోటీ చేస్తున్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగారు.

ఎన్నిక నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మీటర్ల నుంచే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయం చుట్టూ బారికేడ్లను ఏర్పాట్లు చేశారు. దాదాపు 500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 22 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఎన్నికకు కోసం ఎన్నికల అధికారులు కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈరోజు జీహెచ్ఎంసీ కార్యాలయానికి సెలవు ప్రకటించారు.

# హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డి, బృందం


మొదటిపేజీ తరువాయి

నెక్ట్స్ జనరేషన్ ఇండిస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు ఒప్పందం చేసుకుంది. రూ. 1,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఎన్టీటీ డేటా, నెయిసా సంస్థలతోనూ తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఆ సంస్థలు రూ. 10,500 కోట్ల పెట్టుబడులతో హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నాయి.


# జైల్లోనూ వర్షిణితో కలిసుంటా..!

గుర్తించి అక్కడికెళ్లి పట్టుకొచ్చారు. హైదరాబాద్ తీసుకొచ్చిన అనంతరం మోకిలా పోలీసులు దాదాపు 2 గంటల పాటు అఘోరీని ప్రశ్నించారు. అనంతరం వైద్య పరీక్షల కోసం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా అక్కడ హైడ్రామా నడిచింది. తన తరఫున వాదించడానికి లాయర్లు లేరని.. తనకు అంత స్తోమత లేదని అఘోరీ న్యాయమూర్తికి తెలిపింది. దీంతో కోర్టు తరఫున ఒక అడ్వొకేట్‌ను కేటాయించారు. అనంతరం.. లేడీ అఘోరీ అలియాస్ అల్లూరి శ్రీనివాస్‌కు న్యాయమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. అరెస్టు అనంతరం స్పందించిన లేడీ అఘోరీ సంచలన కామెంట్లు చేసింది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, కోర్టుకు సహకరిస్తున్నానని చెప్పింది. అయితే జైలుకు వెళ్లినా తన భార్య వర్షిణితోనే ఉంటానని తేల్చి చెప్పింది. కొంతకాలంగా అఘోరీ, వర్షిణిల వ్యవహారం మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

# డెలీవరి బాయ్స్ ఆగడాలపై చర్యలు తీసుకోవాలి







-మైహెూంలో కావాలనే ఆందోళన సృష్టించారు -చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరెంతో ఇబ్బందులు

తొలిఅడుగు, మియాపూర్ : మైహెూం జువెల్ గెటెడ్ కమ్యూనిటీ వద్ద జరిగిన డెలీవరీ బాయ్స్ చేసిన ఆగడాలపై ప్రభుత్వం అలాగే డెలీవరీ కంపెనీల సంస్థలు చర్యలు తీసుకోవాలని మై హెూం జువెల్ అపార్ట్మెంట్ వైస్ ప్రెసిడెంట్ వి.మహేష్ బాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన బుదవారం మీడియాతో మాట్లాడారు. ఈ నెల 19న ఓ డెలీవరీ బాయ్ వచ్చాడని ఓటీపీ చెప్పాలని అడిగాడని ఆ విషయమై అడగడంతో కావాలనే పెద్ద గొడవకు దారి తీశారని ఆయన తెలిపారు. ఇంత పెద్ద కమ్యూనిటీ అపార్ట్మెంట్ లో ప్రతీ రోజు దాదాపు 200ల నుంచి 600ల వరకు ఆర్డర్లు వస్తాయని అవి డెలీవరి చేస్తారని తెలిపారు. అటువంటిది ఎన్నడూ తలెత్తని సమస్యను కావాలనే ఆ రోజు సదరు ఆర్డర్ డెలీవరి చేసే వ్యక్తి మై హెూం గెటెడ్ కమ్యూనిటీపై ఆరోపణలు చేసేలా వందలాది మందిని రప్పించి ఆందోళనకు దిగడం మంచిది కాదన్నారు. ఎంతో మంది ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ ఉంటారని అటువంటిది తమనే బయటకు వెళ్లనీయకుండా ఉద్దేశపూర్వకంగా ఆందోళన చేసి అవమానించినట్లు చేశారని ఆరోపించారు. ఇదే విషయమై తాము సైతం వారితో మాట్లాడడానికి సిద్దంగా ఉన్నప్పటికీ ఒక్కరూ వినే పరిస్థితి లో లేరని తెలిపారు. వారి తరుపున ఓ ఐదారుగురిని రావాలని కోరామని తెలిపారు. అయినా వినకుండా తమకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అవమానించినట్లు చేశారని పేర్కొన్నారు. ఓటీపీ చెప్పే విషయంలో క్లారిటీ తెలుసుకునే ప్రయత్నం చేస్తే కావాలని గొడవకు దారి తీశారని తెలిపారు. అసభ్య పదజాలంతో దూషిస్తూ తమను అవమానపరిచారని తెలిపారు. మనసులో ఏదో దురుద్దేశం పెట్టుకొని కావాలనే ఆందోళనకు దిగి మై హెూం ను లూటీ చేసేలా చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యంత్రాంగమా.. వారి వారి కంపెనీల సంస్థలా స్పష్టమైన సూచనలు చేసి వారిని అదుపులో పెట్టాలని లేకపోతే భవిష్యత్తులో తాము మరింత ఇబ్బందులు ఎసుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. కావాలనే గొడవ చేసేందుకు వీలైనంత ఎక్కువ మందిని సమీకరించి ఈ తతాంగానికి పాల్పడడం నిజంగా బాధకరమని తెలిపారు.

# దళారుల నమ్మి రైతు సోదరులు మోసపోవద్దు

- తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలి
- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం





తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 23 : జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు ఆరు కాలం పండించిన పంటలను దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రంలో మంచిగా ఆరబెట్టి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 15 నెలల వ్యవధిలోనే రైతు సోదరులు పడుతున్న ఇబందిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల ఆధ్వర్యంలో ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన మరుసటి రోజు నుండి కొత్త లోన్లు ఇవ్వడం జరిగిందన్నారు సన్నపు వడ్లకు క్వింటాలకు 500 బోనస్ ఉచిత విద్యుత్తు పాటు ఏకకాలంలో ఎరువులు సబ్సిడీ పరదాలు అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు సోదరులకు ఏమన్నా ఇబ్బందులు బార్దాను మరియు లారీల సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ల సహకారంతో వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరా క్రాంతి పథకం ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ సి సి మ్యాకమల్ల రాజమౌళి కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మంగ అశోక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గెటి కుమారస్వామి తొర్నె సంతోష్ మర్రి శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకులు రామిడి సూర్యతేజారెడ్డి మడిపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు తంగేళ్ల పరుశురాములు సీఏలు బొనగాని ప్రియాంక పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు నివాస ధ్రువీకరణ పత్రాలు సృష్టించిన ఆరుగురి అరెస్టు



మలక్‌పేట,తొలిఅడుగు, :తప్పుడు నివాస ధ్రువీకరణ పత్రాలు సృష్టించుకుని మూసారాంబాగ్ డివిజన్ సలీంనగర్‌లో అక్రమంగా నివాసముంటున్న ఇద్దరు బంగ్లా దేశీయులను, వారికి సహకరించిన మరో నలుగురిని సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మలక్‌పేట పోలీసులతో కలిసి అరెస్టు చేశారు. ఎస్సై సురేశ్ కథనం ప్రకారం.. తప్పుడు నివాస ధ్రువీకరణ పత్రాలు సృష్టించుకుని మూసారాంబాగ్ డివిజన్‌లోని సలీంనగర్లో ఇద్దరు బంగ్లాదేశీయులు అక్రమంగా నివాసముంటున్నారన్న విషయం తెలుసుకున్న సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మలక్‌పేట పోలీసులతో కలిసి మంగళవారం సలీంనగర్‌లోని ఇంటిపై దాడులు చేసి ఇద్దరు బంగ్లాదేశీయులను అరెస్టు చేశారు. బంగ్లాదేశ్ మీర్‌పూర్ గ్రామానికి చెందిన మహ్మద్ హసిబుల్(23)జోవాన్ చౌదరి పేరుతో, బంగ్లాదేశ్ జెస్సోర్ జిల్లా బెనాపోల్ గ్రామానికి చెందిన రోహన్ సాహ(21) అలియాస్ రోహన్ పేర్లతో దేశంలోకి అక్రమంగా చొరబడి మూసారాంబాగ్ డివిజన్‌లోని సలీంనగర్‌లో నివాసం ఉంటున్నారు. బంగ్లాదేశ్‌లోనే తప్పుడు ఆధార్ కార్డులను సృష్టించుకున్న వీరు, ఇక్కడకు వచ్చిన తర్వాత నల్గొండ చౌరస్తాలోని స్మోక్ అండ్ పాన్ షాప్ నిర్వాహకుడు, అక్బర్ బాగ్‌కు చెందిన మహ్మద్ ముఖిద్(39)ను కలిశారు. తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాన్ని ఇప్పించాలని కోరారు. దాంతో అతడు కాలాడేరా ప్రాంతానికి చెందిన డీఆర్‌పీ ఆపరేటర్ తేమూర సాయికిరణ్(50)కు విషయాన్ని చెప్పగా అతడు, చంచల్‌గూడ డైమండ్ హెూటల్ ప్రాంతానికి చెందిన బ్రోకర్(ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రాలు ఇప్పించే బ్రోకర్) గడ్డమీద రజినీకాంత్(46), నార్సింగ్ మున్సిపాలిటీలో శానిటేషన్ విభాగంలో ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న దుడ్డు సుధీర్ కుమార్(27)సాయంతో తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించుకొని ఏడాదిన్నర కాలంగా అక్రమంగా నివాసం ఉంటూ లేబర్ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. దాంతో మంగళవారం ఉదయం మలక్‌పేట పోలీసుల సాయంతో దాడులు నిర్వహించిన సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇద్దరు బంగ్లాదేశీయులతోపాటు వారికి తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి ఇచ్చిన మరో నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి ఫేక్ ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు, ఒక సెల్ ఫోన్, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు

# నగరంలో గంజాయి పట్టివేత.. ముగ్గురి అరెస్టు



తొలిఅడుగు, :నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఆబ్కారీ పోలీసులు దాడులు జరిపి గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.3.5లక్షల విలువజేసే 5.260 కిలోల గంజాయితో పాటు కారు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ డీటీఎఫ్ సీఐ సౌజన్య కథనం ప్రకారం.. నిర్మల్ ప్రాంతానికి చెందిన మలావత్ రాజేందర్, ఇందాల్ రాథోడ్ సులువుగా డబ్బు సంపాదించేందుకు గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో నిందితులిద్దరూ కలిసి ఆదిలాబాద్ శివారు ప్రాంతాల్లో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌లో పరిచయమున్న పలువురికి విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న సికింద్రాబాద్ డీటీఎఫ్ బృందం బోయినిపల్లి సమీపంలోకి వచ్చిన నిందితుల కారును ఆపి, తనిఖీలు జరుపగా, కారు డిక్కీలో 4.140 కేజీల గంజాయి లభించింది. దీంతో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా.. గతంలో కూడా చాలాసార్లు నిర్మల్, ఆదిలాబాద్ ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకువచ్చి, నగరంలో విక్రయించినట్లు వెల్లడించారు.దీంతో నిందితులిద్దరినీ అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 4.140 కేజీల గంజాయితోపాటు కారు, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. కాగా, నిందితులను పట్టుకున్న సికింద్రాబాద్ డీటీఎఫ్ సీఐ

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అంది స్తున్న శ్రీ చైతన్య పాఠశాల




- ఘనంగా శ్రీ చైతన్యలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు
- అబాకస్ విద్యార్థులకు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సర్టిఫికెట్స్ ప్రధానం

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి ఏప్రిల్ 23 : జగిత్యాల జిల్లా మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు, పాఠశాలలో విద్యార్థులు రైతుల గురించి ,డాక్టర్ ,సైనికులు చేసిన నాటకం దానికి సంబంధించిన విద్యార్థుల విన్యాసాలు పలువురుని అకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ ...మా పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు దీటుగా పనిచేయడం జరుగుతుంది అని తెలిపారు. శ్రీ చైతన్య అంటే సాంస్కృతి కార్యక్రమంలో నిలయం అని తెలిపారు, ఎలాంటి ప్రోగ్రామ్ చేసిన అబాకస్ విద్యార్థుల సర్టిఫికెట్స్ గురించి కావచ్చు, కిండర్ గార్డెన్ కావచ్చు ,కరాటే కావచ్చు, చిల్డ్రన్స్ డే, ఏ సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించిన అదనంగా తల్లిదండ్రుల నుండి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పాఠశాల అది ఏదైనా ఉంది అంటే శ్రీ చైతన్య పాఠశాల మాత్రమే మీ అందరి కృషి ఇలాగే కొనసాగితే మా పాఠశాల లో ఉన్నత పాఠశాల స్థాపించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అబాకస్ విద్యార్థులకు అబాకస్ సర్టిఫికెట్స్ గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, వారి ప్రోగ్రెస్ ను కరస్పాండెంట్ టీచర్లు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎండి శహిదొద్దిన్, వైస్ ప్రిన్సిపల్ ఏ.జ్యోతి, పాఠశాల టి పి టీచర్ మమత, పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, శ్రావణి, సమత, అంజలి, కార్తిక, నవ్య,వి.శిరీష, సాహితి, జి. శిరీష,స్వప్న, సువర్ణ, అనూష, అండాలు, మంజు భార్గవి, రజిత, మల్లీశ్వరి, శ్రీలేఖ, వనజ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## కన్నతండ్రి పై దాడి చేసిన వ్యక్తి రిమాండ్

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి ఏప్రిల్ 23 : ధర్మపురి మండలంలోని కొసునూరుపల్లె గ్రామానికి చెందినా వేముల విక్రం రెడ్డి తండ్రి సుకేందర్ రెడ్డి వయస్సు 31 సం:లు, కులం రెడ్డి అనే వ్యక్తి అతని తండ్రి అయిన వేముల సుకేందర్ రెడ్డిని రోకలి బండతో కొట్టి దాడి చేసి గాయపర్చగా వేముల సుకేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణలో భాగంగా వేముల విక్రం రెడ్డి ని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు. మేజిస్ట్రేట్ జైలుకి పంపటం జరిగింది. ఎవరైనా వ్యక్తులు చట్టాన్ని ఉల్లంఘిస్తే అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్య తీసుకోడతాయని దర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

## డ్వాక్రా గ్రూప్ సభ్యులను మోసం చేసి 20 లక్షలు కాజేసిన ఆర్పి

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 23 : శివశంకర్ డ్వాక్రా గ్రూప్ సభ్యులను మోసం చేసి 20 లక్షలు కాజేసిన ఆర్పి కృష్ణ లీలపై చర్యలు తీసుకొని, డబ్బులు రికవరీ చేయాలని విజ్ఞప్తి. పై విషయం పురస్కరించుకొని తమరితో మనవి చేయునది ఏమనగా మేము అనగా గజ్వేల్ పట్టణం కు చెందిన శివశంకర్ డ్వాక్రా గ్రూప్ సభ్యులము. ఒక రోజున ఆర్పీ కృష్ణ లీల మరియు మంజుల కలిసి వచ్చి ఒకరికి ఒకరు పరిచయం లేని వ్యక్తులమైన మమ్మల్ని ఫోటో స్టూడియో వద్దకు తీసుకెళ్లి గ్రూపు ఫోటో తీయించి మీ అందరికీ 20 లక్షల రూపాయల రుణం వస్తుందంటూ తెలిపి మా యొక్క ఆధార్ కార్డు తీసుకుని అందరితో అదే రోజున యూనియన్ బ్యాంకు (ఆంధ్ర బ్యాంకు ) లో వ్యక్తిగత అకౌంట్లు ఓపెన్ చేయడం జరిగింది గ్రూపు అవసరాల నిమిత్తం అంటూ తెలుపుతూ ఎలాంటి తీర్మానం రాయకుండానే కాళీ గ్రూప్ పుస్తకాలలో మరియు ఖాళీ ఓచర్లపై అందరితో సంతకాలు చేయించుకోవడం జరిగింది. కొన్ని రోజుల తర్వాత రుణం ఏమైందంటూ వ్యక్తులుగా ఆర్ పి కృష్ణ లీలను అడగగా రుణం రాలేదని, బ్యాంక్ సర్వర్ ప్రాబ్లమ్ అని తెలపడం జరిగింది, మంజుల రుణం విషయం మర్చిపోవాలని కొద్దిమందిని బెదిరించింది. గ్రామ సమైక్య సంఘం ద్వారా, శ్రీనిధి ద్వారా 40 వేలు, 22,000 రూ, లను కొద్ది మందికి ఇవ్వడం జరిగింది. కానీ ఈ రెండు సంవత్సరాల కాలంలో గ్రూప్ సభ్యులను పరిచయం చేయలేదు, సమావేశాలు జరగలేదు నేటి వరకు కూడా మా గ్రూప్ సభ్యులను ఒకరికి ఒకరం పరిచయం లేము. కావున మమ్ములను మోసం చేసి మా గ్రూప్ పేరుతో 20 లక్షల రూపాయలు మింగిన ఆర్పీ కృష్ణ లీలపై చర్యలు తీసుకోవాలని మొత్తం డబ్బులను రికవరీ చేయాలని, మా పేరుతో ఉన్న రుణాన్ని రద్దు చేయాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాము



## రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు

- సాధ్యమైనంత వరకు రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు
- రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు
- తొగుట సిఐ లతీఫ్




తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 23 : తొగుట సిఐ లతీఫ్ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు, మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. కొంతమంది గాయాలపాలు అవుతున్నారు, బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుంది.రోడ్లపై ధాన్యం పోయవద్దని సూచించారు.

## యూత్ కాంగ్రెస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు మహేష్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

తొలిఅడుగు - ఏప్రిల్ 23 : పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి దుర్గా మహేష్ జన్మదిన సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మహేష్ కు జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం పాత పాల్వంచ లోని కొత్వాల స్వగృహంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు హ్యాపీ బర్త్డే చెప్పారు. ఈ సందర్భంగా మహేష్ ను కొత్వాల తొ పాటు కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేయించి బోకే శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, కాపర్తి వెంకటాచారి, ఎస్కే చాంద్ పాషా, దప్పు రాము, ఎస్.కె భాష, అజిత్, లక్ష్మణ్, ఇమడాబత్తుల శ్రీకాంత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు





## సదరం సర్టిఫికెట్ మంజూరు



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 23 : మండలం పరిదిలోని నర్సన్నపేట గ్రామానికి చెందిన సాయి స్వనీత్ రెడ్డీ కి సదరం సర్టిఫికెట్ మంజూరు అయినట్టు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వూడెం తిరుపతి రెడ్డీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళు తుందని ఈ సందర్భంగా తెలిపారు.

## జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడి తీవ్రంగా ఖండించి నా బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు




తొలిఅడుగు – ఏప్రిల్ 23 : పహాల్గంలో ఉగ్రవాదుల చేతిలో చంపబడిన 27 మంది అమాయక పర్యాటకులపై దాడిని తీవ్రంగా ఖండించారు వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు. ఇది అనాగరిక చర్య... ఈ దాడిలో గాయపడిన 20 మంది త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్తిస్తున్నాను.. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

## నేషనల్ ఉమెన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ చైర్మన్‌గా కాసాల నాగరాజు..

- వైస్ చైర్మన్‌గా ఎన్. ప్రవీణ నియామకం..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర శాఖకు నూతన పదవుల నియామకాలు జరిగాయి. రాష్ట్ర చైర్మన్‌గా కాసాల నాగరాజు, వైస్ చైర్మన్‌గా ఎన్ ప్రవీణ పదవులు స్వీకరించారు. నియామక పత్రాలు జాతీయ ఉపాధ్యక్షుడు డా. సుక్క డానియల్, రాష్ట్ర అధ్యక్షుడు సర్వేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా నాగరాజు, ప్రవీణలు మాట్లాడుతూ... సంస్థ అప్పగించిన బాధ్యతను న్యాయంగా నిర్వహించి, సామాజిక న్యాయ పరిరక్షణ కోసం ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోక్స్ పర్సన్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, చైర్మన్ యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా..

- ఉగ్రవాద దాడిలో మృతి చెందిన ప్రతి ఒక్కరికి ఆ భగవంతుడు ఆత్మశాంతి కలిగించాలి..
- బూర్గుల గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఫరూఖ్ నగర్ మండల ఉపాధ్యక్షులు లింగారం సంతోష్ కుమార్ గౌడ్..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : జమ్మూ కాశ్మీర్లోని అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రవాదులు దాడి జరిగి 26 మందిని బలిగొన్న విషయంపై స్పందిస్తూ బూర్గుల గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఫరూఖ్ నగర్ మండల ఉపాధ్యక్షులు లింగారం సంతోష్ కుమార్ గౌడ్ అమాయక పౌరులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదులు అమాయక పౌరులపై దాడి జరపలేదని, భారతదేశ అస్తిత్వం పై దాడి జరిపారని దీనిని భారత దేశ ప్రజలను తీవ్రంగా ఖండించి దేశం తరపున నిలబడి ఉగ్రవాదుల ఏరివేతకు ప్రభుత్వాలకు సహకరించాలని కోరారు. భారతదేశం సర్వ మతాల సమ్మేళనమని, దేశంలో అన్ని మతాల ప్రజలందరూ సోదర భావంతో మెలుగుతుంటారని, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే పొరుగు దేశాలు ప్రయత్నిస్తున్నాయని, భారతదేశ మతసామరస్యాన్ని విడగొట్టేందుకు ప్రయత్నించే ఏ ఒక్క మత మూక ఆలోచన ప్రజల్లోకి వెళ్ళదని, ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ సంఘీభావం తెలియ చేయాల్సిన సమయం ఆసన్నమైందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉగ్రవాదానికి పాల్పడిన వారిని, ఉగ్రవాదానికి ప్రోత్సహిస్తున్న వారిని, ఉగ్రవాదులతో కలిసి పని చేయాలనుకున్న వారిని గుర్తించి ఏరి పారవేయాలని, మన దేశ సర్వమత సౌభ్రతృత్వాన్ని కాపాడాలని, ఉగ్రవాద దాడుల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని, మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని, దేశంలో ఉగ్రవాదానికి ఇలాంటి తావు లేకుండా కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని ఉగ్ర భాగాన్ని అంతం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు..

## యాత్రికులపై ఉగ్రవాదుల చర్య పిరికిపందల చర్య..

- పహల్గాంలోని కాల్పుల ఘటనపై ఆమె తీవ్ర ఆవేదన..
- కాల్పుల్లో మృతి చెందిన వారికి ప్రగాఢ సానుభూతి..
- నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్పర్సన్, సిసిఐ రాష్ట్ర కార్యదర్శి ఎన్ ప్రవీణ..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటనపై నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్ పర్సన్ మరియు కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర సెక్రటరీ ఎన్ ప్రవీణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇది క్షమించారని నేరమని పేర్కొన్నారు. అమాయక భారత పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే సైనికులు పట్టుకొని ప్రజలు చూస్తుండగానే బహిరంగ ప్రదేశాల్లో ఉరితీసి చంపాలని ప్రవీణ డిమాండ్ చేశారు.. భారతదేశంలో ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో రాజకీయంగా ఏం చేయలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటని ఆమె అన్నారు.. మారుతున్న డిజిటలైజేషన్లో డిజిటల్ ఇండియా లో ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరని ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.. రక్తపాతంతో రాజకీయాలను శాసించలేరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భారత్ లో ఉగ్రవాదుల పొరపాటును వెంటనే నిర్మూలించాలని ఉగ్రవాదులను గుర్తించి వారిని ఏరి పారేయాలని సూచించారు. భారత్ ఎంతో సమయంతో ప్రపంచంలోని ఒక గొప్ప శాంతి దేశంగా వర్ధిల్లుతుందని దీనిని దెబ్బతీయాలని కొన్ని దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నయని ఇలాంటి వారి ఆటలు కొనసాగనివ్వవద్దని పేర్కొన్నారు. ఉగ్రవాదుల చేతిలో హతమైన భారత ప్రజలు పర్యటకులఆత్మకు శాంతి చేకూరాలని ప్రవీణ దేవున్నీ ప్రార్థిస్తున్నట్లు తెలిపారు..

## ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించిన షాద్ నగర్ గ్రేడ్ వన్ గ్రంథాలయ మాజీ డైరెక్టర్ అందె జంగరాజ్ ముదిరాజ్..

- పర్యాటక క్షేత్రంలో పౌరులపై కాల్పుల ఘటన అత్యంత అనాగరిక చర్య..
- దాడిలో మృతి చెందిన దేశ పౌరులకు ఘనంగా నివాళి.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి..
- ఉగ్రవాదులు పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : ప్రశాంతత వాతావరణంతో నిండు పర్యావరణంతో ఆహ్లాదాన్ని పంచే కాశ్మీర్ లోయలోని పహాల్గం ప్రాంతంలో పర్యాటక దేశ పౌరులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా తుపాకులతో దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఉగ్ర దాడిలో మృతి చెందిన దేశ పౌరులకు ఘన నివాళులు అర్పిస్తున్నామని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని షాద్ నగర్ గ్రేడ్ వన్ గ్రంథాలయ మాజీ డైరెక్టర్ అందె జంగరాజ్ ముదిరాజ్ అన్నారు. పహాల్గం ఉగ్రదాడి ఘటన తీవ్రంగా కలిచి వేసిందని, ఉగ్రదాడిలో 27 మంది సామాన్య పౌరులు చనిపోవడం అత్యంత బాధాకరమైన విషాద సంఘటన అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం శాంతితో, ప్రశాంత వాతావరణ%శీ% ఉన్న దేశంలో ఉగ్రవాదులు అశాంతిని నెలకొల్పేందుకు కుట్రలు చేయడం మంచి పరిణామం కాదని, అశాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తే దేశ పౌరులు ఊరుకునే స్థితిలో లేరని హెచ్చరించారు. దేశంలోని సమస్యాత్మక ప్రాంతాలలో భద్రతను కల్పించాలని అన్నారు..

## మేలుకో హిందూ బంధువ తెలుసుకో నీ భవిత..

- ఉగ్రవాద కుక్కలను కేంద్రం ఏరిపారేస్తుందని స్పష్టీకరణ..
- బిజెపి రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కన్వీనర్ కర్రేడ్ల నరేందర్ రెడ్డి..

తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రవాదులు పంజా విసిరారనీ పర్యాటకులపై జరిగిన కాల్పుల ఘటనలో 26మందికి పైగా దుర్మరణం పాలయ్యారని ఎంతోమంది అమాయక పర్యాటకులు గాయపడ్డారని ఖబర్దార్ ఉగ్రవాదులరా అంటూ బిజెపి రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కన్వీనర్ హెచ్చరించారు. ఉగ్రవాదుల దుశ్చర్యతో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయనీ పేర్కొన్నారు. పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలోని ఒక పర్యాటక రిసార్టు వద్ద ఈ దాడి జరిగిందనీ ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాల ద్వారా మాత్రమే చేరుకునే వీలుంటుందన్నారు. ఇలాంటి ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు ఈ దాడికి తెగించారని పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని పక్కా ప్రణాళికతోనే ఈ దాడికి పాల్పడ్డారని నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాద కుక్కలను ఏరివేస్తామని దీని వెనుక పాకిస్తాన్ ప్రమేయం ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు. భారత్ శాంతిని కాంకాంక్షిస్తుంటే పాకిస్తాన్ మాత్రం ఉగ్రవాదులను ప్రేరేపించి శాంతికి భంగం వాటిల్లెల విచ్చర్ల పాల్పడుతుందని నరేందర్ రెడ్డి అన్నారు. ఉగ్రవాదులను పక్క ఎరివేస్తామని కేంద్రం చూస్తూ ఊరుకోదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలో ఉగ్రవాదులకు తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు..



# సంపాదకీయం

వ్యక్తిత్వానికి మచ్చుతునక భగత్ సింగ్

1929 ఏప్రిల్ 8 తేదీన ప్రజారక్షణ, వ్యాపార వివాదల చట్టాల ఆమోదానికి నిరసనగా భగత్ సింగ్, బతుకేస్వర్ దత్‌తో కలిసి కేంద్రీయ విధాన సభ లోకి బాంబులు విసిరారు. భగత్ సింగ్ (1907 సెప్టెంబరు 28 – 1931 మార్చి 23) భారత స్వాతంత్ర్య సమర యోధుడు, కరుడుకట్టిన ఉద్యమ కారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమములో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో ఆయన ఒకడు. ఆ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా నేటికీ కొనియాడబడుతున్నాడు. భగత్ సింగ్ పూర్వపు పంజాబ్‌లో, ప్రస్తుత పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలోని సంధు ఝాట్ కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్ , విద్యావతి దంపతులకు జన్మించాడు. భగత్ అనే పదానికి "భక్తుడు" అని అర్థం. భగత్ సింగ్ మూడేళ్ళ పిల్లాడిగా ఉన్నప్పుడు తండ్రి కిషన్ సింగ్, భగత్ సింగ్‌ను చంకకెత్తుకొని, కొత్తగా వేస్తున్న తోటను చూడ్డానికి పొలాల్లోకి వెళ్ళాడు. వెంటనే కిందికి దిగిన భగత్ సింగ్ ఆ మట్టిలో ఆడుకుంటూనే చిన్న చిన్న గడ్డిపరకలను నాటడం మొదలు పెట్టాడు. తండ్రి "ఏం చేస్తున్నావ్ నాన్నా" అని ప్రశ్నిస్తే, భగత్ సింగ్ 'తుపాకులు నాటుతున్నా' అని బదులిచ్చాడు. భవిష్యత్తుకు బాల్యం మొలకలు వేసే వయస్సులో తుపాకులను మొలకెత్తించాలని చూడడం ఆయన వ్యక్తిత్వానికి మచ్చుతునక. 13 ఏళ్ల ప్రాయంలోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణో ద్యమానికి సింగ్ ప్రభావితుడ య్యాడు. ఆ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురుతిరిగిన భగత్ ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు, బ్రిటీషు దిగుమతి దుస్తులను తగులబెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడు. లాలా లజపత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928 లో భారత్‌లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసింది. భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగిం పుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనం గా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమి స్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెం డెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీ తో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చని పోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. అయితే పొరపాటు గుర్తింపు కారణంగా డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొర పాటుగా స్కాట్ అనుకుని, జైగో పాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. దాంతో పోలీసుల కంటపడకుండా ఉండటానికి భగత్ లాహోర్ పారిపోయాడు. గుర్తు పట్టకుండా ఉండటానికి గడ్డాన్ని గీసుకోవడం, వెంద్రుకలు కత్తిరించుకోవడం ద్వారా సిక్కు మత విశ్వాసాల ఉల్లంఘనకు సింగ్ పాల్పడ్డాడు. భగత్ సింగ్ వంటి విప్లవకారులను అణచివేయడం కోసం భారత రక్షణ చట్టమును తీసుకు రావడం ద్వారా పోలీసులకు బ్రిటీష్ ప్రభుత్వం మరింత అధికారం కల్పించింది. ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అది ఆమోదితం కానున్న కేంద్ర శాసనసభపై బాంబు పేలుడుకు హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘం వ్యూహరచన చేసింది. బాంబు పేలుడుకు భగత్ సింగ్ ప్రయత్నించకుండా మరో ప్రముఖ విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ అడ్డుకున్నాడు. అయితే సింగ్ ఆశయాలను అంగీకరించే విధంగా మిగిలిన పార్టీ సభ్యులు ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చారు. శాసనసభ వసారాపై భగత్ సింగ్‌తో పాటు మరో విప్లవకారుడు 8 ఏప్రిల్ 1929న సింగ్, దత్‌లు బాంబు విసిరి, "ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తు పలు కరపత్రాలను వెదజల్లారు. కేంద్ర అసెంబ్లీ ఆవరణలో కరపత్రం విసిరివేత, బాంబు దాడి వల్ల ఏ ఒక్కరూ మరణించడం గానీ గాయపడటం గానీ జరగలేదు. తమ వ్యూహంలో భాగంగా ఉద్దేశ్యపూర్వకంగానే జాగ్రత్తలతో దాడి చేసినట్లు సింగ్, దత్ అంగీకరించారు. బాంబు గాయపరిచేటంత శక్తివంతమైంది కాదని బ్రిటీష్ ఫోరెన్సిక్స్ విచారణాధికారులు కూడా తేల్చిచెప్పారు. వాస్తవానికి బాంబు జనాలకు దూర బాంబు దాడి తర్వాత సింగ్, దత్ ఇద్దరూ లొంగిపోయారు. సింగ్ అరెస్టు అనంతరం శాసనసభ పేలుడుపై విచారణ నేపథ్యంలో జే. పీ. సాండర్స్ హత్య వెనుక ఆయన హస్తంపై బ్రిటీష్ ప్రభుత్వం ఆరా తీసింది. హత్యకు సంబంధించి భగత్ సింగ్, రాజ్‌గురు , సుఖ్‌దేవ్‌లపై అభియోగాలు మోపారు. భారత స్వాతంత్ర్యానికి తన గళాన్ని వినిపించుకునేందుకు న్యాయస్థానాన్నే ఒక ప్రచార వేదికగా మలుచుకోవాలని భగత్ సింగ్ నిర్ణయించుకున్నాడు. హత్యా నేరాన్ని అంగీకరించిన ఆయన విచారణ సమయంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రకటనలు చేశాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చి నందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. ఔుతీతీుఖత్ శీట జుఇవఏబ్ఙశీఅ ాాఅ ావత్వఅవెవ ాట ఙమ్షష్ట్ర అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి.

## ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించిన తెలంగాణ జాగృతి షాద్ నగర్ నియోజకవర్గం మాజీ కన్వీనర్ ముస్తఫా..

**– దాడిలో మృతి చెందిన దేశ పౌరులకు ఘనంగా నివాళు లర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి..**

**– కేంద్ర ప్రభుత్వం దాడి చేసిన ఉగ్రవాదులు పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్..**



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : ప్రశాంతత వాతావరణంతో నిండు పర్యావరణంతో ఆహ్లాదాన్ని పంచే కాశ్మీర్ లోయలోని పహాల్గం ప్రాంతంలో పర్యాటక దేశ పౌరులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా తుపాకులతో దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఉగ్ర దాడిలో మృతి చెందిన దేశ పౌరులకు ఘన నివాళులు అర్పిస్తున్నామని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని %వీణ%. ముస్తఫా తెలంగాణ జాగృతి షాద్నగర్ నియోజకవర్గ మాజీ కన్వీనర్ అన్నారు. పహాల్గం ఉగ్రదాడి ఘటన తీవ్రంగా కలిచి వేసిందని, ఉగ్రదాడిలో 27 మంది సామాన్య పౌరులు చనిపోవడం అత్యంత బాధాకరమైన విషాద సంఘటన అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం శాంతితో, ప్రశాంత వాతావరణ%శీ% ఉన్న దేశంలో ఉగ్రవాదులు అశాంతిని నెలకొల్పేందుకు కుట్రలు చేయడం మంచి పరిణామం కాదని, అశాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తే దేశ పౌరులు ఊరుకునే స్థితిలో లేరని హెచ్చరించారు. దేశంలోని సమస్య..

## దేవాలయాలు హిందుత్వ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు..

**– చేగిరెడ్డి ఘనపూర్ లో శ్రీ కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం..**

**– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి..**

**– పాల్గొన్న సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ మరియు బీఆర్ఎస్ నాయకులు..**





తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : దేవాలయాలు హిందుత్వ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక నిలయాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని జిల్లేడు చౌదరిగూడ మండలంలోని చెగిరెడ్డి ఘనపూర్ గ్రామంలో శ్రీ కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ మహోత్సవాలు జరుగుతున్నాయి. గత రెండు రోజులుగా కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మహోత్సవంలో ఈరోజు దేవాలయంలో ఉదయము నుండి సుప్రభాతసేవ ఆవాహిత దేవతాపూజ, హెూమములు గర్తసంస్కారము యంత్ర, విగ్రహ స్థాపన, తరుపరి బలి, పూర్ణాహుతి, బ్రహ్మకలుశ విసర్జన, ప్రోక్షణ, బస్మదారణ, వేదాశీర్వచనం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం అమ్మవారికి బోనాల కార్యక్రమం జరుగునున్నట్లు దేవాలయ కమిటీ ప్రకటించింది. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ యాజమాన్యం ఆయనను సాదరంగా ఆహ్వానించి సన్మానించగా, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా జరుగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ఆయనను ప్రత్యేక వేదమంత్రోచ్చరణా లతో ఆశీర్వదించి, కోట మైసమ్మ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ దేవతా విగ్రహ ప్రతిష్టాపన వలన హిందూ సోదరులందరి మధ్య ఐక్యత భావం పెరుగుతుందని, భగవంతునిపై భక్తి కలుగుతుందని, తోటి మానవులపై ప్రేమ భావం కలుగుతుందని, అరిషడ్వర్గాలను జయించే మానసిక బలం భక్తులలో కలుగుతుందని, శ్రీ కోట మైసమ్మ కరుణ కృప కటాక్షాల వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో మెలగాలని, ఆయురారోగ్యాలతో సంపూర్ణ అభివృద్ధి సాధించాలని, అమ్మవారి ఆశీస్సులతో అందరూ భోగభాగ్యాలు అనుభవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ మాజీ జెడ్పిటిసి స్వరూప రాములు,వెంకటేశ్వర్ రెడ్డి,జడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ,మాజీ సర్పంచ్ లు మరియు నాయకులు మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,బాబురావు,వజ్ర లింగం,శివ,మోహన్ రెడ్డి,నర్సిములు, ఉపసర్పంచ్ రాములు,జగన్ మోహన్ రెడ్డి,నర్సిములు,బాల్ రాజు, మోతిలాల్,గొల్ల యాదయ్య, యాదయ్య, కుమార్,గొల్ల నవీన్, మల్లేష్,కుర్వ రాజు తదితరులు పాల్గొన్నారు..

## పహాల్గామ్ ఉగ్రదాడి తనను తీవ్రంగా కలిచివేస్తోంది..

**– షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆవేదన..**



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : పహాల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలిచివేస్తోందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. పహాల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తీవ్రంగా కలిచివేస్తోందనీ ఈ దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఐక్యంగా ఉందాం. మన భారత ఐక్యతను ఏ ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా చూడాలి. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం. కలిసికట్టుగా ఉందాం. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది" అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆవేదనతో తెలిపారు. ఈ ఉగ్రదాడిని ఖండిస్తూ చనిపోయిన మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. ఉగ్రవాదులను అంతమొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

# పహల్గం ఉగ్రదాడిలో మృతి చెందిన పౌరులకు ఘన నివాళి..

- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్..
- ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో అనిచి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కోరిన అంజయ్య యాదవ్..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : ప్రశాంతత వాతావరణంతో నిండు పర్యావరణంతో ఆహ్లాదాన్ని పంచే కాశ్మీర్ లోయలోని పహల్గం ప్రాంతంలో పర్యాటక దేశ పౌరులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా తుపాకులతో దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఉగ్ర దాడిలో మృతి చెందిన దేశ పౌరులకు ఘన నివాళులు అర్పిస్తున్నామని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. పహల్గం ఉగ్రదాడి ఘటన తీవ్రంగా కలిచి వేసిందని, ఉగ్రదాడిలో 27 మంది సామాన్య పౌరులు చనిపోవడం అత్యంత బాధాకరమైన విషాద సంఘటన అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం శాంతితో, ప్రశాంత వాతావరణ%శీ% ఉన్న దేశంలో ఉగ్రవాదులు అశాంతిని నెలకొల్పేందుకు కుట్రలు చేయడం మంచి పరిణామం కాదని, అశాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తే దేశ పౌరులు ఊరుకునే స్థితిలో లేరని హెచ్చరించారు. దేశంలోని సమస్యాత్మక ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రతను కల్పించాలని అన్నారు

# ఎమ్మెల్యే పదవి అడ్డుపెట్టుకుని అరాచకాలకు పాల్పడుతున్న కౌశిక్ రెడ్డి.

- వొడితల ప్రణవ్ బాబు
- రావణసూరిడి లాంటి కౌశిక్ రెడ్డిని రాముడి పేరు పెట్టుకున్న కేటిఆర్ ప్రోత్సహిస్తున్నారా?..
- ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకుని గ్రానైట్ వ్యాపారిని బెదిరించిన కౌశిక్ రెడ్డి.
- ఇప్పటికే పెద్ద మొత్తంలో సదరు వ్యాపారి దగ్గర మొదటి విడత డబ్బులు ఇచ్చినట్లు మహిళ ఫిర్యాదు.
- హుజురాబాద్ లో పెరిగిన కౌశిక్ రెడ్డి అరాచకాలు.
- వ్యాపారి డబ్బులు విషయంలో కౌశిక్ రెడ్డి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ప్రణవ్.






తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 23 : ప్రజల చేత,ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు సభ్య సమాజంలో ప్రజలకు అవసరమయ్యే పనులు చేయాలి కానీ పదవిని అడ్డుపెట్టుకొని వ్యాపారస్తులను,ఇతర వర్గాలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం సరైన పద్ధతి కాదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కమలాపూర్ మండలం వంగపల్లి–గుండేడ్ గ్రామ సరిహద్దులో ఉన్నటువంటి గ్రానైట్ వ్యాపారి కట్టా మనోజ్ రెడ్డి దగ్గర హుజురాబాద్ ఎమ్మెల్యే డబ్బులు వసూలు చేశాడని సాక్షాత్తు వాళ్ళ భార్య రమాదేవి సుబేదారి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వడం,అదీ ఒక ఎమ్మెల్యే స్థాయిలో ప్రతినిధిపై మహిళ దరఖాస్తు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని,కౌశిక్ రెడ్డి చర్యలవల్ల ఇప్పటికే హుజురాబాద్ పరువు దిగజారుతుందని ఇలాంటి చర్యల ద్వారా మరింత దిగజార్చుతున్నాడని వారు అన్నారు.గతంలో కూడా అనేకమందిని బెదిరించి ఇబ్బందులకు గురిచేసాడని ఇలాంటి ఎమ్మెల్యేలు ఎందుకు గెలిపించుకున్నామని హుజురాబాద్ ప్రజలు అంతర్మదనంలో పడ్డారని అన్నారు.హైదరాబాద్ లో నీతి మాటలు చెప్పే కేటిఆర్ మీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలపై మీ వైఖరేంటో తెలియజేయాలని,ఇప్పటికిప్పుడు ఎమ్మెల్యే ఎలక్షన్ జరిపితే కౌశిక్ రెడ్డికి డిపాజిట్ కూడా రాదని అన్నారు.10 మంది ఎమ్మెల్యేల విషయంలో ఉప ఎన్నికలు వస్తాయని కేటిఆర్ పదే,పదే చెప్పడం కాదనీ కౌశిక్ రెడ్డి రాజీనామా చేస్తే ఆరు నెలల్లో ఉప ఎన్నికలు వస్తాయని,అప్పుడు మీరో,మేమో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని ప్రణవ్ అన్నారు.కౌశిక్ రెడ్డి అరాచకాలు ఇంకెన్ని బయటపడతాయో అని ప్రజలు చర్చింటుకుంటున్నారని, కౌశిక్ రెడ్డి భాదితులు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని అన్నారు.ఎమ్మెల్సీగా హుజురాబాద్ కు ఏం నిధులు తీసుకొచ్చావని అడిగితే ఇప్పటివరకు సమాధానం లేదని,ఉప ఎన్నికల సమయంలో ఎలాంటి పనులు చేశారో అందరికీ తెలిసిందే అని,ఎమ్మెల్సీగా,ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డి విఫలమయ్యాడని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,కమలాపూర్ మార్కెట్ చైర్మెన్ ఝాన్సీ–రవీందర్,హుజురాబాద్ మార్కెట్ చైర్మెన్ రాజేశ్వరి–స్వామి రెడ్డి,హుజురాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు తిరుపతి, కిరణ్,హనుమాన్ దేవాలయ చైర్మెన్ శంకర్,హుజురాబాద్ మండల,పట్టణ మహిళా అధ్యక్షురాలు పుష్పలత,రాధ,నాగమణి,వంశీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

లిఉగ్రదాడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి..లిజమ్మూ కాశ్మీర్ లోని పాహెల్గాం ఉగ్రదాడిలో మరణించిన 26 మంది కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్.దేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేయాలని,పార్టీలకతీతంగా ఒక్కటిగా పోరాడి ఉగ్రవాద సంస్థల నివారణకు కృషి చేయాలని కోరారు.ఉగ్రదాడుల విషయంలో కేంద్రం కఠినంగా ఉండాలని,ఇలాంటివి జరగకుండా మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.

# కబ్జాకు గురైన స్మశాన వాటిక దారి పై చర్యలు తీసుకోవాలి

- స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం
- సిలివేరు శ్రీకాంత్




తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 23 : జమ్మికుంట పట్టణంలోని ఎంపీఆర్ గార్డెన్ పక్కన సర్వే నెంబర్ 793/%ూ/2, 793/దీ% లలో ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన స్మశాన వాటికకు ఉన్నదారిని కబ్జా చేసి గోడ నిర్మాణం చేశారు. గతంలో దీనిపై రెవెన్యూ అధికారులు అక్కడ బోర్డును ఏర్పాటు చేసి తొమ్మిది ఫీట్ల దారి స్మశాన వాటికకు ఉంచాలని చెప్పినప్పటికీ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును సైతం తొలగించి స్మశాన వాటిక దారిని కబ్జా చేసి గోడ నిర్మాణం చేశారు. దీనిపై హుజురాబాద్ ఆర్డీఓ జమ్మికుంట తాసిల్దార్ ఫిర్యాదు చేయగా బుధవారం తాసిల్దార్ స్మశాన వాటిక దారి కి సంబంధించి ఎంపీఆర్ గార్డెన్ ఓనర్ ప్రకాష్ రెడ్డిని పిలిచి ఇది స్మశాన వాటిక దారిని ఎందుకు కబ్జా చేశారు అని అడిగారు ఈ బోర్డును ఎవరు తొలగించారని అడిగితే సమాధానం లేదు దీనిపై చర్యలు తీసుకొని స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయకపోయినట్లయితే ఆమరణ నిరాహార దీక్షకు చేయడానికి వెనుకాడను అని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు ఆర్ఐ శంకర్ సర్వేయర్ మనోజ్ తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ పంట పొలాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ లో రాగి వైరు చోరీకి దొంగల ప్రయత్నం.!



జూలూరుపాడు,తొలిఅడుగు న్యూస్, ఏప్రిల్ 23 : వ్యవసాయ పంటల సీజన్ ముగిసింది రైతులు తమ పంట పొలాలను వదులుతున్న సందర్భంగా వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలో విలువైన రాగి వైరును దొంగలించేందుకు మళ్ళీ మండలంలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. మండల పరిధి పడమట నర్సాపురం పవర్ గ్రిడ్ సమీపంలో ఒక వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లోని రాగి వైర్ ను కాజేసేందుకు ప్రయత్నం జరిగింది. గమనించిన రైతులు విద్యుత్ అధికారి రజనీకాంత్ కి సమాచారం అందించడంతో వెంటనే అట్టి ట్రాన్స్ఫార్మర్ ను బుధవారం తనిఖీ చేయడం జరిగింది. చోరీ ప్రయత్నం జరిగింది కానీ చోరీకి గురి కాలేదని నిర్ధారించారు. చోరీ ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో మండల రైతాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

# వైరా నియోజకవర్గంలో బహిరంగ సభ విజయవంతానికి మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కసరత్తు





తొలి అడుగు, ఏప్రిల్ 23 : మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఈరోజు వైరా నియోజకవర్గంలో పర్యటించి, ఈనెల 27వ తేదీన వరంగల్‌లో జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి కీలక సూచనలు చేశారు. వైరా పట్టణం మరియు జూలూరుపాడు,ఏన్కూరు మండలాలలోముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి, పార్టీ కార్యకలాపాలపై చర్చించారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ, “వరంగల్ బహిరంగ సభ తెలంగాణ రాజకీయాల్లో మరో మైలురాయిగా నిలుస్తుంది. ఈ సభ ద్వారా బీఆర్ఎస్ పార్టీ యొక్క శక్తిని, ప్రజల మద్దతును దేశానికి చూపించే బాధ్యత ఉంది,” అని తెలిపారు. ప్రతి కార్యకర్త తమ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పాలుపంచుకోవాలన్నారు. వైరా పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. సమావేశంలో మండల స్థాయి నాయకులతో పాటు గ్రామస్థాయి కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. వారికి బహిరంగ సభలో పాల్గొనాల్సిన విధానం, కార్యకలాపాల సమన్వయం వంటి అంశాలపై సూచనలు చేశారు. బస్సుల ఏర్పాట్లు, ప్రచార పత్రికల పంపిణీ, సామూహిక రవాణా విషయాల్లో స్థానిక నాయకులకు బాధ్యతలు అప్పగించారు. అంతేకాకుండా, మదన్ లాల్ పలువురు శ్రేయోభిలాషుల ఇంట్లో జరిగిన శుభకార్యాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రజలతో నిత్యం నడిచి, వారి శుభదుఃఖాలలో భాగస్వాములం కావడం ఒక ప్రజాప్రతినిధిగా నా కర్తవ్యం,” అన్నారు. ఈ పర్యటనతో వైరా నియోజకవర్గంలో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొనగా, బహిరంగ సభ విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరు సిద్ధమవుతున్నారు. ఈ పర్యటనలో భాగంగా మదన్ లాల్ మరిన్ని గ్రామాల్లో పర్యటించనున్నట్లు సమాచారం. పార్టీ అగ్రనాయకత్వం పట్ల నమ్మకంతో, కార్యకర్తలు బహిరంగ సభను ఘనవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు.

# మేమిద్దరం ఒకేదానికి కట్టుబడి ఉంటాం



తొలి అడుగు, : ఐపిఎల్ 2025లో భాగంగా సోమవారం ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడేందుకు సిద్ధమయ్యాయి. ఈ హైప్రొఫైల్ క్లాష్ కోసం క్రికెట్ అభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మతో తనకు న్న అనుబంధం గురించి మాట్లాడాడు విరాట్ కోహ్లీ. గత 15 ఏళ్లుగా తమ మధ్య ఉన్న స్నేహబంధం, అనుభవాలు, పరస్పర గౌరవం గురిం చి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. 'ఎక్కువ కాలంగా ఒకరితో పాటు కలిసిఆడుతున్నప్పుడు, ఆటపైమనకున్న అవగాహనను ఒకరితో మరొకరు పంచుకుంటూ, నేర్చుకుంటూ ఉంటాం. పైగా ఒకే సమయంలో కెరీర్‌లో ఎదుగుతున్నప్పుడు, ఇలాంటి అనుబంధం చాలా స హజంగా ఏర్పడుతుంది. ఆ సమయంలో ఎన్నో సందేహాలు, ప్రశ్నలు మనం కలిసిచర్చించుకుంటాం. జట్టు నాయకత్వం వహించే విషయం లో మేము చాలా దగ్గరగా కలిసిపని చేశాం. ఎప్పుడూ ఆలోచనలు చ ర్చించేవాళ్లం. మేమిద్దరం ఎక్కువగా ఒకేదానికి కట్టుబడి ఉండేవాళ్లం. కలిసి ఉండేవాళ్లం. దాంతో ఇద్దరి మధ్య నమ్మకం ఏర్పడింది. అదే జట్టు కోసం మరింత పనిచేయాలనే స్ఫూర్తినిచ్చింది' అని అన్నాడు విరాట్.

# గుజరాత్ హ్యాట్రిక్



తొలి అడుగు, : సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లను గుజరాత్ జెయింట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ కట్టడి చేశాడు. టాపార్డర్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, ట్రవిస్ హెడ్‌లను త్వరగా పెవిలియన్‌కు చేర్చడంలో సఫలమైన సిరాజ్.. ఆ తర్వాత క్రీజ్‌లో నిలదొక్కుకున్న అంకిత్ వర్మతోపాటు సిమ్రన్‌జీత్‌లను ఔట్ చేశాడు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 152పరుగులకే పరిమితమైంది. అనంతరం గుజరాత్ జట్టు 16.4ఓవర్లలో కేవలం 3వికెట్లు కోల్పోయి 153పరుగులు చేసి విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్(61నాటౌట్), సుందర్(49), రూథర్‌ఫోర్డ్ (35నాటౌట్) మ్యాచ్‌ను ముగించారు. తొలుత గుజరాత్ బౌలర్లు సిరాజ్‌కి తోడు ప్రసిధ్ కృష్ణ, సాయి కిషోర్ కూడా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 152పరుగులు చేసింది. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి చేసిన 31 పరుగులే అత్యధిక వ్యక్తిగత స్కోరు. హెన్రిచ్ క్లాసెన్ 27, కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 22 నాటౌట్ (9 బంతుల్లో), అనికేత్ వర్మ 18, ఇషాన్ కిషన్ 17 పరుగులు చేశారు. ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (8), అభిషేక్ శర్మ (18) మరోసారి విఫలం కాగా... లోయరార్డర్‌లో వచ్చిన కమిందు మెండిస్ 1 పరుగుకే వెనుదిరిగాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 4 వికెట్లతో రాణించాడు. ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిశోర్‌కు రెండేసి వికెట్లు దక్కాయి.

## ముంబయి ఇండియన్స్‌కు గుడ్ న్యూస్..



తొలి అడుగు, ముంబయి ఇండియన్స్ ఫ్రాంఛైజీకి గుడ్ న్యూస్. ఆ ఫ్రాంఛైజీ స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా జట్టుతో కలిశాడు. సోమవారం బెంగళూరుతో జరిగే మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉంటాడని ముంబయి హెడ్ కోచ్ మహేల జయవర్ధనె వెల్లడించాడు. 'ఆర్సీబీతో మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉంటాడు. ఆదివారం ట్రెనింగ్ సెషన్స్‌లో పాల్గొన్నాడు. శనివారం రాత్రి జట్టుతో కలిశాడు' అని జయవర్ధనె పేర్కొన్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచులు ఆడిన ముంబయి కేవలం ఒక్క విజయం మాత్రమే సాధించింది. పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో కొనసాగుతోంది. ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలంటే మిగతా 10 మ్యాచుల్లో కనీసం 8 విజయాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ముంబయి పేస్ బౌలింగ్‌ను కెప్టెన్ హార్దిక్ పాండ్యతోపాటు బౌల్ట్, దీపక్ చాహర్ నడిపిస్తున్నారు. ఆసీస్‌తో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ చివరి టెస్టు తొలి ఇన్నింగ్స్ సందర్భంగా బుమ్రా గాయపడ్డ సంగతి తెలిసిందే.

# సొంత మైదానంలో హైదరాబాద్ ఘోర పరాజయం




తొలి అడుగు, ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుసగా నాలుగో ఓటమిని చవిచూసింది. ఆతిథ్య జట్టు గుజరాత్ చేతిలో 7 వికెట్ల తేడాతో ఓడిపోయింది. గుజరాత్ వరుసగా మూడో మ్యాచ్‌లో విజయం సాధించింది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన 153 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 16.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ 61 పరుగులతో అజేయంగా నిలిచాడు. షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ 35 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. వాషింగ్టన్ సుందర్ 49 పరుగులు చేశాడు. మహ్మద్ షమీ 2 వికెట్లు పడగొట్టగా, కెప్టెన్ పాట్ కమిన్స్ ఒక వికెట్ తీశాడు. గుజరాత్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. హైదరాబాద్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 152 పరుగులు చేసింది. నితీష్ కుమార్ రెడ్డి (31 పరుగులు) మరియు హెన్రిచ్ క్లాసెన్ (27 పరుగులు) ఏకైక యాభై భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మహ్మద్ సిరాజ్ 4 వికెట్లు పడగొట్టాడు. ప్రముఖ్ కృష్ణ, సాయి కిషోర్ చెరో 2 వికెట్లు తీశారు.

గుజరాత్ టైటాన్స్: శుభమన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, జోస్ బట్లర్, షారుక్ ఖాన్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, సాయి కిషోర్, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాంత్ శర్మ.

సన్‌రైజర్స్ హైదరాబాద్: పాట్ కమిన్స్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్ (వికెట్ కీపర్), అనికేత్ వర్మ, కమిందు మెండిస్, జీషన్ అన్సారీ, జయదేవ్ ఉనద్కత్, మహమ్మద్ షమీ.

# ప్లే ఆఫ్స్ రేసు నుంచి హైదరాబాద్ ఔట్?

తొలి అడుగు, పాట్ కమ్మిన్స్ కెప్టెన్సీలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్ 2025 సీజన్‌లో కూడా ఓటముల పరంపర కొనసాగుతోంది. గుజరాత్ పై హైదరాబాద్ టాప్ ఆర్డర్ మరోసారి విఫలమైంది. దీని కారణంగా హైదరాబాద్ జట్టు 152 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ సీజన్‌లో వరుసగా నాలుగో ఓటమిని ఎదుర్కొంది. దీని కారణంగా హైదరాబాద్ జట్టు పాయింట్ల పట్టికలో పదో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు, గుజరాత్ జట్టు నాల్గవ మ్యాచ్‌లో మూడవ విజయాన్ని నమోదు చేసింది. ఆరు పాయింట్లతో జట్టు మూడవ స్థానం నుంచి రెండవ స్థానానికి చేరుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ గురించి చెప్పాలంటే, తొలి మ్యాచ్‌లో 286 పరుగుల భారీ స్కోరు సాధించడం ద్వారా అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. కానీ, ఆ తర్వాత ఆడిన 4 మ్యాచ్‌ల్లో హైదరాబాద్ జట్టు 200 పరుగులు కూడా చేయలేకపోయింది. బ్యాటింగ్ వైఫల్యం కారణంగా హైదరాబాద్ జట్టు వరుసగా నాలుగో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు హైదరాబాద్ జట్టు విజయం వైపు పయనించకపోతే, గత సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన ఈ జట్టు త్వరలోనే ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించే ఛాన్స్ ఉంది.

